17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | పేజీలు 11

## అక్షరాస్యత శాతం మరింత పెంచాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్:

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. ఆది వారం బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్డీటీ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, ఖచ్చితంగా అందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని, ఈ విషయం జిల్లాలో అందరికీ తెలియజేయాలన్నారు. బాగా చదువుకున్న మహిళల ను ఇతర మహిళలతో ఇంటరాక్ట్ చేయించాలని, అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. కుటుంబంలో ఉన్న మహిళల్లో చదువుపై అవగాహన ఉంటే వారికి వారే సొంత నిర్ణయాలు తీసుకోవచ్చ న్నారు. ఆడపిల్లలకు తొందరగా పెళ్లిళ్లు చేస్తున్నారని, జిల్లాలో ఆడపిల్లల చదువు కూడా ఎంతో ముఖ్యమని, తక్కువ వయసులో పెళ్లిళ్లు చేయరాదని, చదువుకోవా లని అందరిలో మార్పు రావాలన్నారు.

మిగతా 2లో




### ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షల్లో వసూళ్లు..

## విద్యాశాఖను చెర పట్టిన ఫౌండేషన్..!

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

వాటర్ బెల్ కొట్టాలన్న జిల్లా విద్యాశాఖ అధికారి నుండి సర్క్యులర్ ఉండాలి. అంతటి పటిష్టమైన పారదర్శకతతో కూడిన ప్రక్రియ విద్యా శాఖలో ఉంటుంది. అలాంటి విద్యాశా ఖని టార్గెట్ చేసుకున్న ఓ ఫౌండేషన్ సత్య సాయి జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని మధ్యవర్తిగా పెట్టుకుని ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యోగుల పేరిట లక్షలాది రూపాయ లు వసూలు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత ఏడాది డిసెంబర్ మాసంలో పలువురికి ఫౌండేషన్ ద్వారా నియామక ఉత్తర్వులు ఇవ్వడం గమనార్హం. ఫలానా పాఠశాలలో ఫలానా వ్యక్తికి ఈ ఉద్యోగాన్ని కేటాయిస్తున్నట్లు ఫౌండేషన్ లెటర్ హెడ్ ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చారు. అసలు డీఈఓ ప్రొసీడింగ్స్ లేకుండా ఎలా నియామకాలు చేపడతారు అన్నదే ఇక్కడ వంద డాలర్ల ప్రశ్న. విద్యాశాఖ ఏ విధంగా పనిచేస్తుందన్న స్పష్టమైన అవగాహన ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకుని

ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యాశాఖను కొందరు ఫేక్ ఫౌండేషన్ నిర్వాహకులు చెరపట్టారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలకు లక్షలు వసూలు చేసిన వైనం 9 నెలలు గడిచినా.. విద్యాశాఖ అధికారులకు తెలియదా..? డిఇఓ ప్రొసీడింగ్స్ లేకపోయినా.. 9 నెలలుగా పాఠశాలల్లో పనులు చేయించుకున్న ఆ కొందరు హెచ్ఎంలు ఇందులో పాత్రధారులు కారా..? విద్యాశాఖ అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.

### డీఈవో ప్రొసీడింగ్స్ లేకుండానే నియామకాలు..

- 9 నెలలుగా వేతనాలు అందక తిరగబడుతున్న బాధితులు..
- మధ్యవర్తిగా వ్యవహరించి లక్షలు చేతులు మార్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు...
- హెచ్ఎంల మెడకు చుట్టుకొనున్న వ్యవహారం...

మిగతా 3లో



## గడిచిన ఐదేళ్లు ఒక పీడకల

### 'మన ఊరి అభివృద్ధి కోసం పాటుపడదాం'

**మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్ :

తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని తన నివాసంలో తాడిపత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి శుభకార్యానికి గణేష్ పూజలు జరిపిన తర్వాతే చేసే కార్యా నికి ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. గణేష్ పండుగ సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తాడిపత్రి అభివృద్ధి సాధించడానికి గణేశునికి పూజలు జరపాలని పిలుపునిచ్చారు. నేటి తాడిపత్రి మున్సిపాలిటీ పరిస్థితి ఆలోచిస్తే చాలా బాధ వేస్తోందన్నారు. గతంలో అవార్డు పొందిన మున్సిపాలిటీ అభివృద్ధి నేడు అధోగతి పాలైందన్నారు. అభివృద్ధి సాధించడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి పౌరుడు ముందుకు రావాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గం భారతదేశంలోని నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్నదే తన కోరిక అన్నారు. ప్రతి ఒక్కరి సహాయ, సహకారాలు

మిగతా 02 ▸

## వడ్డుపల్లిలో దారుణం.. విద్యార్థిని దారుణ హత్య..

08

## అదుపుతప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

### పెను ప్రమాదం నుండి బయటపడ్డ ప్రయాణికులు



బత్తలపల్లి మేజర్ న్యూస్: ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడ్డ సంఘటన మండల పరిధిలో చోటు చసుకుంది. పోలీసుల వివరాల మేరకు అనంతపురం డిపోకు చెందిన నల్లమడ బస్సు నల్లమడ నుండి అనంతపురం వస్తుండగా మండల పరిధిలోని గుమ్మలకుంట క్రాస్ వద్దకు రాగానే బస్సు స్టీరింగ్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలా లలోకి వెళ్లి బోల్తా పడింది. బస్సులో 42 మం ది ప్రయాణికులు ఉండగా డ్రైవర్, కండక్టర్ లతోపాటు ఇద్దరూ ప్యాసింజర్లకు స్వల్ప గాయాల య్యాయి గాయపడిన వారిని స్థానిక ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం నుండి తప్పించుకున్నట్లు ప్యాసిం జర్లు పేర్కొన్నారు. బత్తలపల్లి ఎస్సై పి.శ్రీనివాసులు ఘటనా స్థలానికి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు.








## వరద బాధితులను ఆదుకోండి

**పామిడి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని నగరంలోని వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్ పేర్కొన్నారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు అం దజేసేందుకు టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో తమవం తు సాయంగా పట్టణంలో నిత్యవసర సరుకుల విరాళాలు సేకరించారు. నియోజకవర్గం నుంచి కూడా వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు లక్ష్మిదేవి, టీడీపీ నాయకులు తిమ్మప్ప, షేక్షా, సాయి, నిరంజన్, పురుషోత్తం, జగన్, మోదీన్, జన సేన రాము తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరథం సేవలు ఉచితం..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అనంతపురము నగరం 20.08.2023 నాడు దాదాపు 600 మంది సభ్యత్వంతో ప్రారంభం కాబడిన సంగతి అందరికి విదితమే. ఆనాటి ఆవిర్భావ సమావేశం రోజే శాంతి రథం సేవలు ప్రారంభించు కోవడం చాలా సంతోషదాయకం.తదుపరి, అనతికాలంలోనే రెండు మార్చురీ బాడీ ఫ్రీజర్స్ ను దాతలు శ్రీ విజయ రాఘవన్ మరియు సంస్థ తరుపున సమాకుర్చుకోవడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు శాంతిరథం సేవల్ని నిరంతరాయంగా అవసరమైన వారికి ఉచితంగా అందించడం జరుగుతోంది. అలాగే ప్రతీ నెలా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇటీవల, దాతల సహకారంతో... విద్యార్థులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగకరమైన కొన్ని ముఖ్యమైన అంశాలు, మానవతా విలువలు, నైతిక విలువలు తదితర విషయాలను పొందుపరిచి మన సంస్థచే స్వయంగా రూపొందించి ఒక లక్ష రూపాయలు విలువ కల్గిన 2000 నోట్ పుస్తకాలను ముద్రణ చేయంచడం జరిగింది. ఇప్పటి వరకు జిల్లాలోని దాదాపు 20 ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ నందున్న 10 వ తరగతి బాల బాలికలకు అందజేయడం జరిగింది. ఈ సంవత్సర కాలం పాటు పలు సేవాకార్యక్రమాల నిర్వహణలో నాకు వెన్నంటి ఉండి అన్ని విధాలా సహకరించిన పెద్దలు, చైర్మన్ శ్రీరామ్ రఘునాథ్ కి ప్రత్యేక ధన్యవాదములు. అలాగే, వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర రెడ్డి గారికి, కేంద్ర కమిటీ సభ్యులు రాటాల గోపి, రామాంజుల రెడ్డికి , కార్యదర్శి గంగిరెడ్డి, కో చైర్మన్ నరసింహా రెడ్డి, కన్వీనర్ ప్రకాష్ బాబు, డైరెక్టర్లు పెద్దన గౌడ్, ప్రభాకర్, విజయరాఘవన్, ఈ సి మెంబెర్స్, ఇతర సభ్యులకు పేరు, పేరున ధన్యవాదములు, కృతజ్ఞతలు శీలా జయరామప్ప, అధ్యక్షులు కోరారు.

## కనేకల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### ఆకట్టుకున్న వినాయక నగర్ వినాయకుడు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా శనివారం రోజున వాడవాడల కొలువుదీరిన శ్రీ వినాయకులు వినాయక చవితి వేడుకలు శనివారం రోజున ఉదయం నుండి శ్రీ గణేష్ మూర్తులు వాడవాడలోను మరియు దేవాలయాల్లోనూ శ్రీ గణేశ మూర్తులు కొలువైనారు. శ్రీ గణేశునికి ఉదయం నుండి వేదమంత్రాలతో మొదలై మేళతాళలతో భక్తులందరూ కలిసి శ్రీ గణేష్ మూర్తి మహారాజ్ కి జై అంటూ శ్రీ గణేశా అనే నామంతో జపిస్తూ ఘనంగా పూజలు నిర్వహిస్తూ ప్రసాద కార్యం జరిపిస్తూ ఘనంగా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ గణేష్ మూర్తులు బస్టాండ్ నందు శ్రీ చిక్కణేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ స్వయంబశ్వేర స్వామి దేవాలయం నందు మరియు కురుభ వారి వీధిలోను మరియు ముల్ల వారి వీధిలోను మరియు హరిజనవాడ నందు మరియు రామ్ నగర్ శ్రీ సీతారాముల దేవస్థానం నందు మరియు బండేమూల నందు మరియు జీర్ల వారి వీధిలోన మరియు ఉరవకొండ రోడ్డు శ్రీ అశ్వత్ కట్ట దగ్గర శ్రీ వినాయక మూర్తులను కూర్చోబెట్టి అలంకరణ చేసి ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. వినాయక నగర్ లోని వినాయకుడు ప్రజలను ఎంతగానో ఆకర్షించాడు. రోడ్డుకు విలువ ఇరువైపులా విద్యుత్ అలంకారంతో ఉరవకొండ రోడ్డు వరకు అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని చోట్ల వాడవాడాల శ్రీ గణేష్ మూర్తులను అతి సుందరంగ అలంకరించి చూపరులకు కనువిందుగా చేస్తున్నారు.









వినాయకుని వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



ప్రభాకర్ వీధి శ్రీ బోలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రిశూలాల గణపతి



ఆర్టీవో ఆఫీస్ 80 అడుగులరోడ్డు నందు ఏర్పాటుచేసిన నారద వినాయకుడు



ఫస్ట్ రోడ్డు రోదంసర్కిల్ లో కొలువుతీరిన చాక్లెట్స్ వినాయకుడు

## అనంతపురం నగరంలో వినాయక చవితి వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరం లో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు గ్రహితకు ఘన సత్కారం



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయురాలికి అవార్డు అందుకున్న నీలం ప్రిస్కిల్లా దంపతులను ఆ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పరదేశి రత్నరాజు, ప్రిస్కిల్లా దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్, సెక్రెటరీ పరదేశి విజయశే ఖర్రాజు, సభ్యులు బుజ్జిబాబు, వీరయ్య, కే జయరాజు, రాజు, మెర్సీ, ప్రశాంతి, మాణిక్యమ్మ, అల్లీపీరా తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా మొక్కలు పంపిణీ

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి తిరునాంపల్లి గ్రామం నందు శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ సమతుల్యత లో భాగంగా గ్రామ యువకులు ఉత్సవ కమిటీ సభ్యులు ఉమ్మడిగా దాదాపు 100 మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి పోలీసులు రాజశేఖర్ రెడ్డి, సూర్య ప్రకాష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గడిచిన ఐదేళ్లు ఒక పీడకల

▸▸ మొదటి పేజీ తరువాయి

తాడిపత్రి అభివృద్ధికి దోహదపడుతాయన్నారు. పచ్చదనం కోసం ప్రతి ఒక్క ఇంటి దగ్గర ఒక చెట్టు నాటాల్సిందే అంటూ ప్రజలను హెచ్చరించారు. ప్రతి 200 ఇళ్లకు ఒక యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్కడ కాలువలు కానీ పూడిపోతే ఆ 200 ఇళ్లకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ నిబంధ నలు ఎవరిని బాధపెట్టేందుకు కాదన్నారు.అలాగే రియల్ ఎస్టేట్, రిజిస్ట్రేషన్ సమస్యలపై కొంతమందికి అపోహలు ఉన్నాయన్నారు. తాడిపత్రి కి త్వరలో రాబోతున్నానని, వచ్చిన వెంటనే అధికారులు, వ్యాపారులతో కలిసి సమస్య పరిష్కారిస్తానన్నారు. రియల్ ఎస్టేట్ కూడా తాడిపత్రి అభివృద్ధిలో ఒక భాగమేనన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఉదయం నిద్రలేచిన వెంటనే దైవాన్ని తలచిన విధంగా తాడిపత్రి అభివృద్ధిని కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు.

## అక్షరాస్యత శాతం మరింత పెంచాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

చదువు రాని వారికి వివిధ నైపుణ్య శిక్షణలు, విద్య, ఐసిడిఎస్ కార్యక్రమాలు, పొదుపు సంఘాల్లో మంచి విషయాలు తెలియజేస్తూ వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ఓబులమ్మ, ఐసిడిఎస్ పిడి బిఎన్. శ్రీదేవి, వయోజన విద్యా శాఖ డిడి కె.ఆంజనేయులు, ఇన్ ఛార్జ్ డీఈవో కృష్ణయ్య, ఎంఈఓ-2 లింగానాయక్, ఎంపీడీవో తేజోష్ణ, ఎంపీపీ సునీత, గ్రామ సర్పంచ్ వసంత కుమారి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు వాహనాల బహిరంగ వేలం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం తరలిస్తూ ఉరవకొండ సబ్ స్టేషన్ పరిధిలో పట్టుబడి, స్వాధీనం చేసుకున్న వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ పి. కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం వాహనాల బహిరంగ వేలానికి సంబంధించిన వివరాలను సబ్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు. వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు సెప్టెంబర్ 10వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేలంలో పాల్గొనేవారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్సులు (జీఎస్టీ ఉండవలెను) తీసుకొని రూ.5వేలు ధరావత్తు చెల్లించి ప్రవేశ పత్రము పొందవలెనని సూచించారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలే నిజమైన నేస్తాలు

## జాతీయ అక్షరాస్యత దినోత్సవంలో వక్తల పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నిజమైన నేస్తాలు పుస్తకాలేనని నయీ తాలిం కమిటీ సభ్యులు సిఏ ప్రసాద్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజంలో ఆదివారం నాడు స్థానిక జూనియర్ కళాశాలలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ గాయకుడు పర్యావరణ వ్యక్తి లెనిన్ బాబు జాతీయ అక్షర శత దినోత్సవం సందర్భంగా పుస్తక మిత్ర అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీజీ విద్యావిధానం జాతీయ కమిటీ సభ్యులు సిఏ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహితుల జాబితాలో పుస్తకాలను కూడా చేర్చుకోవాలని విద్యార్థులకు పుస్తకాలే నిజమైన నేస్తాలని, పుస్తకాలను చదవడం ద్వారానే భాషా పరిజ్ఞానం అలవడుతుందని, విద్యార్థులలో మానసిక వికాసం కలుగుతుందన్నారు సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తగ్గుతున్న నేటి దశలో సామాజిక మాధ్యమాలు తీవ్రప్రభావం చూపుతున్న పరిస్థితుల్లో విలువల బడులలో ప్రత్యేకంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పుస్తకాలు చదివేలా ప్రోత్సహించడం అభినందనీయమని, చిన్న చిన్న పుస్తకాలను చదవడం వల్ల విద్యార్థులలో భాషా పరిజ్ఞానం, భాషను గుర్తించడం, చదవగలగడం అలవడుతుందన్నారు. సబ్జెక్టుపై పట్టుపెరిగి విద్యార్థులు చదువులలో రాణించడంతో పాటు ఉన్నత వ్యక్తిత్వం అలవడుతుందని, అందుకే పుస్తకాలు విద్యార్థులకు నేస్తాలు కావాలని అన్నారు. ప్రజా గాయకులు లెనిన్ బాబు మాట్లాడుతూ విలువల బడుల్లో గ్రంథాలయం ఏర్పాటు చేసి మానవ సంబంధాలను వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే మంచి పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచామని ఈ పుస్తకాలను చదవడం ద్వారా పిల్లల్లో మంచి మార్పు కనిపిస్తోందని, సీఏ ప్రసాద్ సహకారంతో ప్రవాస భారతీయ వాసవీ సంఘం (ఎన్ ఆర్ ఐ వి ఏ) వారు లక్ష రూపాయల విలువైన పుస్తకాలను విలువలబడులకు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. పుస్తక మిత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులందరినీ విశేషంగా ఆకట్టుకుంది. పిల్లలు పుస్తకాలు చదువుతూ ఆ కథలలోని పాత్రలను తాము అభినయస్తూ గొప్పగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రేశ్వర నాయుడు, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు జగదీష్, అశ్వర్థ నారాయణ, చరణ్, సాయి, విలువల బడుల కోఆర్డినేటర్లు రఘువీరా, శ్రీకాంత్, దిలీప్, విలువల బడుల ఉపాధ్యాయులు అనిత, లీలావతి, శ్రీలత, శైలజ, వరలక్ష్మి, బీ.కే బాబు, నింగప్ప, చంద్ర, నాగరాజు, హనుమంతరాయుడు ఫక్రుద్దీన్ తో పాటు చదువుకునే కుందుర్పి విలువలబడి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన మంజునాథగౌడ్‌కి
# నామినేట్ పదవి దక్కేనా?

## బొమ్మనహల్, కనేకల్ జనసైనికులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఇంచార్జ్ జనసేన పార్టీ మంజునాథ్ గౌడ్ కు కూటమి ప్రభుత్వంలో గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని బొమ్మనహల్ మరియు కనేకల్ జనసైనికులు లోకేష్ రాయల్ రవికుమార్ ఆశభావం వ్యక్తపరిచారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎంతో ఉన్నత చదువులు చదివిన వ్యక్తి సౌమ్యుడు 10 మందికి సేవ చేసే గుణము ఉన్నటువంటి యువ నాయకుడు జనసేన పార్టీ స్థాపించినప్పటి నుంచి జనసేన పార్టీ కోసం జనసేన పార్టీ కార్యకర్తల కోసం ఎల్లవేళలా సహాయాలు ఆయన సేవలు ఎంతో మరువలేనివి అలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగినటువంటి మంజునాథ గౌడ్ కి మేం అనంతపురం జిల్లా నుంచి రాయదుర్గం నియోజకవర్గం అలాగే రాయదుర్గం చాలా వెనకబడిన నియోజకవర్గం ఎన్డీఏ కూటం ప్రభుత్వంలో కూడా మా ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి కాల్వ శ్రీనివాసులు కోసం ఎల్లవేళలా కష్టపడి గెలుపులో భాగమై అత్యధిక మెజార్టీ కోసం జనసేన పార్టీ మండల కన్వీనర్లు కానివ్వండి కార్యకర్తలు కానివ్వండి ఆయన చేసినటువంటి మోటివేషన్ ఎంతో ఉపయోగపడింది అన్నారు. జనసేన పార్టీ 10 సంవత్సరాలుగా ఉంటూ ఏమీ ఆశించుకున్నటువంటి వ్యక్తి మంజునాథ గౌడ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇప్పుడు వచ్చింది కూటమి ప్రభుత్వంలోనైనా మన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సహకారంతో నైనా మంజునాథ్ గౌడ కి నామినేటెడ్ పదవి ఇస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. ఏదైనా పదివి వస్తే ఇంకా సహాయ సహకారాలు ఆయన పార్టీ కోసం కష్టపడే మనస్తత్వం ఇంకా మెరుగుపడుతుందని కూడా జనసేన పార్టీ కార్యకర్తలు తరపున రాయదుర్గం నియోజకవర్గం తరపున కోరుకుంటున్నాం అన్నారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ రాయదుర్గం ఇన్చార్జి మంజునాథ గౌడ్ కి నామినేట్ పదవి ఇచ్చి కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈ ఒక్క రూపాయి కూడా ఆశించకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో కూటమి ధర్మాన్ని పాటించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు విజయానికి ఎంతో కృషి చేశారన్నారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని గన్నవారిపల్లె కాలనీలో జేసీ అనుచరుడు జగ్గారెడ్డి అలియాస్ దేరంగుల వెంకటరమణ మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి . ఉదయమే గణేశునికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని గణేష్ ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి,వెంకట కొండయ్య చౌదరి, గౌరీ శంకర్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడురామకృష్ణ,దేరంగుల మణికంఠ, వెంకటరమణ, దేరంగుల విష్ణు వర్ధన్, వినాయక ఉత్సవ కమిటీసభ్యులు రామచంద్రారెడ్డి,సంజీవ, పవన్,శివ మొదలైన వారు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక చవితి వేడుకలు

## వాడ, వాడలా వెలసిన బొజ్జ గణపయ్యలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా ప్రజలు వినాయక చవితి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. రెండో రోజు ఆదివారం వేడుకలను పురస్కరించుకొని పలు మండపాల్లో కొలువుదీరిన గణపయ్యలకు ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేద పండితులు విశేష పూజలు ఆచరించారు. ప్రతి ఏడాది భాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభసమయంలో హస్తా నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభించడం భారతీయుల ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా వినాయక చవితి తొలి రోజు శనివారం వివిధ రూపాల్లో బొజ్జ గణపయ్యలను పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా ఏర్పాటైన మండపాల్లో ప్రతిష్టించి మొదటి రోజు పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. అంతకమునుపే ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉదయం నుంచి వినాయక ప్రతిమలను భాజా భజంత్రీలు, డబ్బు వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల వెంబడి భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి మంటపాల్లో ప్రతిష్టాపన చేశారు. పలు రూపాల్లో కొలువుదీరిన గణనాథులకు వేద పండితులు విశేష పూజలు ఆచరించి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, అనంతరం అన్నదాన సంతర్పణ కావించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన వినాయక మండపాలు రాత్రి సమయాన నూతన శోభను సంతరించుకున్నాయి. పల్లెలతో పాటు పట్టణములో వాడ, వాడలా, వీధి, వీధినా వివిధ ఆకృతులతో వినాయక ప్రతిమలు ఏర్పాటు కావడంతో చవితి ఉత్సవాల సంబరాలు అంబరాన్ని అంటాయి. పట్టణ వ్యాప్తంగా చర్చి, అంబేద్కర్ నగర్, పదో వార్డ్, పాతపేట, చంగల వీధి లో వెలసిన గణపతి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని తలారి వీధి 6 వ వార్డులో భజరంగీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు విశేష ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకున్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వై మధుసూదన్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వై. మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా వై. మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదివారం సంబంధిత ఉత్తర్వులు వెలువరించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కే.సి.వేణుగోపాల్ అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వై. మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినందుకు వై. మధుసూదన్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే. సి వేణుగోపాల్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై. షర్మిల రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని జిల్లాలో పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వై. మధుసూదన్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాశాఖను చెర పట్టిన ఫౌండేషన్..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ విధంగా చేయడాన్ని పలువురు ఉపాధ్యాయులు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఇది ఇలా ఉంటే..

ఆయా పాఠశాలల్లో ఎలా ఇంతమంది డీఈఓ అనుమతులు లేకుండా పనిచేస్తున్నారు..? వారిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలా అనుమతిచ్చారు..? తిరిగి తిరిగి ఈ వ్యవహారం చివరికి ప్రధానోపాధ్యాయుల మెడకు చుట్టుకొనే ప్రమాదము లేకపోలేదు. ఎవరో ఫౌండేషన్ వ్యక్తులు వారి లెటర్ హెడ్ మీద అపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తే మీరు ఎలా చేర్చుకున్నారు అన్న ప్రశ్నకి ప్రస్తుతం హెచ్ఎంల వద్ద సమాధానం లేదు. డిఈవో అనుమతులు లేకుండా వారితో పని చేయించుకున్న ప్రధానోపాధ్యాయులు తప్పించుకుంటామంటే కుదరదు. ఇక 8 నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న బాధిత సిబ్బంది తమ పరిస్థితి ఏమిటని ఆ ఫౌండేషన్‌కు మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ఇటీవల నిలదీశారు. ఏదో సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ బాధితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'మేజర్ న్యూస్ ' వద్ద ఉన్న పూర్తి ఆధారాలతో విద్య శాఖలో చోటుచేసుకున్న ఈ చీకటి కోణాన్ని వెలుగులోకి తీసుకురావడంతో పాటు పాత్రధారులు సూత్రధారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే వరకు అక్షర పోరాటం చేస్తుంది. విద్యాశాఖను చెర పట్టిన ఫౌండేషన్ నిర్వాహకులను, వారికి పరోక్షంగా సహకరించిన హెచ్ఎం లను 'మేజర్ న్యూస్' వెలుగులోకి తీసుకొస్తుంది.

# వ్యవసాయ పంటలను పరిశీలించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, రైతు నాయకులు పెంచలపాడు వెంకటేశ్వర్లు, పాత కొత్త చెరువు మద్దిలేటి, లాలు స్వామి, నల్గొండ వీరయ్య స్వామి లు పలు వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలతో పాటు, వేరుశనగ పంటను, కంది పంటను, పరిశీలించి, పంటకు జరుగుతున్న పురుగు పట్టిన దాన్ని పరిశీలించి గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లి వ్యవసాయ అధికారులకు తెలియజేస్తామని తెలియజేయడం జరిగింది.

# వాడవాడలా వెలిసిన బొజ్జ గణపయ్యలు

## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెలిసిన వినాయక దేవాలయం నందు శనివారం ఉదయం నుండి వినాయకుడుకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఇందులో భాగంగా పురవీధులలో పెద్దలు యువకుల సైతం వినాయకుడు విగ్రహాలను కూర్చోబెట్టి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వినాయకుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పురవీధులలో ఉంచిన వినాయక విగ్రహాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన విగ్రహాలను పలువురిని ఆకట్టుకున్నాయి. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సోమవారం సాయంత్రం పురవీధులలో ఉంచిన వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలో ఉంచి పురవీధుల గుండా ఊరేగిస్తూ డ్రమ్స్ వాయిస్తూ బాణాసంచాలు పేలుస్తూ యువకుల సైతం కేరింతలు కొడుతూ ఊరేగింపుగా వెళుతూ మంగోటి చెరువులో నిమజ్జనం నిర్వహిస్తారు. అలాగే సోమవారం సాయంత్రం వినాయక దేవాలయం నందు స్వామివారి లడ్డుప్రసాదాన్ని వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



### గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు

# జిల్లాలో పటిష్ట చర్యలు

**ఎలాంటి ఘటనలకు తావులేకుండా చర్యలు ఉండాలని ఎస్పీ ఆదేశాలు జారీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వినాయక ఉత్సవాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రేయింబవళ్లు అప్రమత్తంగా ఉంటున్నారు. గణేష్ మంటపాలు, ప్రతిమల ఏర్పాటు మొదలు నిమజ్జనం పూర్తి అయ్యే వరకు పోలీసులు ఏమి చేయాలో ఏమి చేయకూడదో ఎస్పీ నుండీ ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈనేపథ్యంలో నిమజ్జనం ముగిసే వరకు ప్రశాంత పరిస్థితులు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. వినాయక మంటపాలు వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిరంతరం ఉంటూ ఎలాంటి ఘటనలకు తావులేకుండా పర్యవేక్షిస్తున్నారు. ఆయా పోలీసులు తరుచూ వినాయక మంటపాలను చెక్ చేసి ముందస్తు జాగ్రత్తలు వివరిస్తున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల వద్ద రాత్రిపూట ఎటువంటి ప్రమాదాలు, సంఘటనలు గాని... అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అదేవిధంగా... నిమజ్జనంనకు వీలున్న సమీప కాలువలు, కుంటలు, చెరువులు, తదితర ప్రాంతాలను సందర్శించి అనువైన ప్రదేశాలను సూచిస్తున్నారు. నిమజ్జనం రోజు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లలో ఆయా పోలీసులు నిమగ్నమయ్యారు.

## ఉండ్రాళ్ళయ్యకు ఊరు వాడ పందిర్లు..



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలో వీధి వీధిన వినాయక మండపాలు వెలిశాయి. వినాయక చవితిని పురష్కరించుకొని శనివారం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తగ్గుదేవాలయంలో రామాయణంలోని లంకా దహనం, వంతెన నిర్మాణ ఘట్టం కళ్లకు కట్టినట్లుగా చూపించారు. అలాగే టీచర్స్ కాలనీలో యువకులు పండ్లతో వినాయకుని తయారు చేసి కొలు వు దీర్చారు. బెస్తకాలనీలో అగరబత్తీలతో తయారు చేసి వినాయ కున్ని పూజించారు.బ్రాహ్మణవీధిలో భవననిర్మాణ కార్మికులు భవననిర్మాణ పరిక రాలతో వినాయకున్ని తయారు చేసి పూజించారు. తగ్గుదేవాలయంలోని రామయణ ఘట్టంను జిల్లా కలెక్టర్ వినోద్కుమార్ తిలకించారు. సందేశా త్మకంగా వినాయక వేడుకలను జరుపుకోవడంపై అభినందించారు.

## పలు ఆలయాలలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు



**పామిడి, మేజర్ న్యూస్** :పట్టణంలోని భోగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి, లక్ష్మినారాయణస్వామి ఆలయాలలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భోగేశ్వరస్వామి ఆలయంలో ఆయన విశేష పూజలు చేపట్టారు. ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. ఆలయ చరిత్రను అర్చకులు వివరించారు. జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు. ఆలయ చరిత్ర గల శిలాశాసనాన్ని పరిశీలించారు. అనం తరం చెన్నకేశవస్వామి, లక్ష్మినారాయణస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎం పీడీఓ ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, వీఆర్వో శ్రీకాంత్రెడ్డి, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# వెల్డన్ జేఎల్ మురళీ..

**జేఎల్ కు డాక్టరేట్ అందుకునేందుకు అన్ని అర్హతులు ఉన్నాయి**

**జె ఎల్ మురళి సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**జేఎల్ అందించిన సహకరాన్ని ఎప్పటికీ మరువలేను**

**నాకు డాక్టరేట్ రావడం మరింత బాధ్యత పెంచింది.. జేఎల్ మురళీ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు జేఎల్ మురళీకి డాక్టరేట్ అందుకునేందుకు ఆయనకు అన్ని అర్హతలు ఉన్నాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని హెూసూరుకు చెందిన ఏషియన్ నేషనల్ కల్చరల్ యూనివర్శిటీ వారు మురళీకి గౌరవ డాక్టరేట్ ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని ఎస్ఆర్ గ్రాండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, బీజేపీ నేత లలిత్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, జనసేన రాష్ట్ర కార్యదర్శి భవాని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జేఎల్ మురళీ రాజకీయంగా ఎదిగిన తీరు, టౌన్ బ్యాంక్ కు అందించిన సేవల గురించి కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. జేఎల్ మురళీ రాజకీయాల్లో చాలా హుందాగా ఉండే నాయకుడన్నారు. జేఎల్ మురళీ ఒక యూత్ లీడర్ దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నారన్నారు. 70కోట్లు ఉన్న టౌన్ బ్యాంక్ టర్నోవర్ ను 780కోట్లకు చేర్చారని.. అలాగే 3వేల మంది ఉన్న సభ్యత్వాన్ని 7వేలకు పైగా తీసుకెళ్లారన్నారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కూడా ప్రజలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయనకు డాక్టరేట్ వచ్చిన విషయం తెలుసుకుని చాలా సంతోషించానన్నారు. మరోవైపు నాకు టికెట్ వచ్చినప్పటి నుంచి ఆయనందించిన సహకారం మరువలేనన్నారు. ఇలాంటి ఎంతో మంది నాయకులు, కార్యకర్తల సహకారంతోనే తాను విజయం సాధించానని దాన్ని నేను మరువలేదన్నారు. తాను గెలిచిన తర్వాత ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు వస్తుండటం వలన కొందర్ని కలవలేకపోయానన్నారు. ఇప్పుడిప్పుడే తాను నగరంలోని అన్ని డివిజన్ల మీద, పరిస్థితుల మీద అవగాహన తెచ్చుకుంటున్నానని కచ్చితంగా పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత నేను ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి కలుస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని నేనేదో గొప్ప అన్న అభిప్రాయం ఎప్పటికీ లేదన్నారు. అనంతరం జేఎల్ మురళీ మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో ఎన్నో అంశాలు చూశానన్నారు. ఈ డాక్టరేట్ తన పై ఉన్న బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఇక నుంచి తనలో ఉన్న కోపాన్ని, ఇతర వాటిని పక్కన పెట్టి ప్రజా సేవలో ఉంటానని స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు, గంగారామ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, జనసేన పార్టి రాష్ట్ర కార్యదర్శి భవానీ రవి కుమార్, టీడీపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్,మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ విశాలాక్షి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామీ దాస్, మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, రంగాచారి, మాజీ నగర అధ్యక్షుడు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణ కుమార్, ఎన్ బికె ఫ్యాన్స్ నగర అధ్యక్షుడు శ్రీధర్, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకట నారాయణ, బిసి నాయకులు వడ్డే వెంకటేష్, జోగి రాజేంద్ర, జస్వంత్ వ్యాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ హరి, భక్తవత్సలం నాయుడు, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వినాయక మండపాల్ని

# సందర్శించిన ఎమ్మెల్యే, ఎంపీలు

**అర్బన్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు**

**మండపాల నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో జరుగుతున్న వినాయకుని వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథిలు పాల్గొన్నారు. శనివారం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. అర్బన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కార్యకర్తలు, నాయకులకు అంతా శుభం కలగాలని ఆకాంక్షించారు. మరోవైపు ఆదివారం రోజు 4వ రోడ్డులో బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు భారీ గణనాథున్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బి కే పార్థసారథి లు సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు అంతా మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. భారీ ఎత్తున వినాయకున్ని ఏర్పాటు చేసిన బోర్వెల్ అసోసియేషన్ వారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా అభినందించారు. మండపం వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు ఎలాంటి కల్గకుండా చూసుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, బోర్వెల్ అసోసియేషన్ అధ్యక్షుడు దలవాయి పెద్దమారప్ప, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దలవాయి వెంకటనారాయణ, వెంకటేష్, రమాదేవి, వడ్డే కుంచపు వెంకటేష్, జస్వంత్ వ్యాస్, కురుబ మల్లికార్జున, బండి కాశి విశ్వనాథ్, గుర్రం నాగభూషణం, నెట్టెం బాలకృష్ణ, ధనంజయ నాయుడు, యుగంధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం మూడవ రోడ్డు భవాని చౌక్ ఆధ్వర్యంలో విశ్వనాథ్ జనసేన నేతృత్వంలో 28వ వార్షికోత్సవ వినాయక ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. హైదరాబాద్ నుండి ఎంతో జాగ్రత్తగా స్వామి వారి ప్రతిమను తెప్పించి, అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో స్థానిక యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొనింది.

## సత్యదేవ్‌నగర్‌లో అమ్మవారి రూపంలో గణనాథుడు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకలు అనంతపురం నగరంలో ఘనంగా జరుగుతున్నాయి. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 40 డివిజన్ సత్యదేవ నగర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అమ్మవారి రూపంలో ఉన్న గణనాథుని ప్రతిమను ప్రతిష్టించారు. దాదాపు 42 సంవత్సరాల గా సత్యదేవ్ నగర్ వినాయక ఉత్సవ సమితి మిత్ర బృందం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నిమజ్జనం రోజున తిరుమల తిరుపతి వెంకన్న స్వామి లడ్డును వేలం నిర్వహిస్తామని, భక్తాదులు పెద్ద సంఖ్యలో ఈ వేలం పాటలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## వినాయక చౌక్ పూజలో పాల్గొన్న మేయర్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్ వినాయక చౌక్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం పూజల్లో నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. వినాయక చౌక్ వినాయక విగ్రహానికి ఉత్సవ సమితి అధ్యక్షులు మేయర్ మహమ్మద్ వసీం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం సలీం మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో గత 42 సంవత్సరాలుగా విజయవంతంగా వినాయక ఉత్సవం జరుగుతుండటం సంతోషకరమని, అదే విధంగా ఈ యేడాది కూడా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆనందం జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీంను వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాంజినేయులు, కమల్ భూషన్,వినాయక ఉత్సవ సమితి కోశాధికారి పియమ్ .వేణుగోపాల్, కార్యదర్శులు శ్రీనివాసులు, మురళీధర్, సాయినాథ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు చింతకుంట మధు, కేయం కృష్ణ తోపాటు వినాయక ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కాలనీలో అన్నదానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :వినాయక చవితి పండుగ సందర్భంగా నగర శివారులోని చాకలి ఐలమ్మ కాలనీలో దాతలు తురకపల్లి రంగన్న, కుమారుడు యశ్వంత్‌బాబులు సహకారంతో భక్తాదులకు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య హాజరై భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక చవితి పండుగను కాలనీ ప్రజలు ఐక్యంగా సంతోషంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. అన్నదానం చేసిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ, సిపిఐ కాలనీ కార్యదర్శి నాగరాజు ,సమాఖ్య నగర అధ్యక్షులు టిసి భూషణ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆదినారాయణ ,బికేస్ మాజీ ఉపసర్పంచ్ సివి లలిత ,శర్మ కాలనీ సిపిఐ నాయకులు భాష ,సత్యనారాయణ ,సంజీవులు ,లక్ష్మీనారాయణ, ఓబులేసు ,మారుతి ,నరేష్, చిన్న సుబ్బరాయుడు ,సురేష్ ,యూత్ లడ్డు ,గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## తపోవనం 3వ క్రాస్‌లో వెలసిన శివ గణేష్...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం తపోవనం మూడ వ క్రాస్ లో వెలసిన శివ గణేష్ ప్రతిమ ఎంతగానో ఆకట్టుకుంటుంది. అనంతపురం సీనియర్ పాత్రికేయులు మురళి ఆధ్వర్యం లో నిర్వాహకులు మండపం వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ చేయడంతో పాటు మంటపం లోపల ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామివారికి ఇష్టమైన తినుబండారాలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీలోని యువత జై గణేష్ అంటూ మండపం వద్ద సందడి చేస్తున్నారు. కార్యక్రమంలో తపోవనం యూత్ హనీ, తనుశ్రీ, లక్ష్మీ నివాస్, శశాంక్, నాని, బిందు శ్రీ, శ్రీను, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎంపీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీరాములు ను హిందూపురం ఎంపీ పార్థసారథి ఆదివారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరామర్శించారు. లోచర్ల గ్రామానికి చెందిన శ్రీరాములు కంచి సముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న హిందూపురం ఎంపీ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అతనికి మెరుగైన వైద్య చికిత్సలను అందించాలని వైద్యులకు సూచించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## చేనేత రంగంలోనే కాదు.. తోలుబొమ్మల కళలో అగ్రగామే..

### –ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ – జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న శివమ్మకు సన్మానం

**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేత రంగంలోనే కాదు.. తోలుబొమ్మల కళలో కూడా ధర్మవరంకి సాటి మరేది లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మకు కేంద్ర ప్రభుత్వం శిల్పగురు అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేసింది. పరిటాల శ్రీరామ్, జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా నిమ్మలకుంట గ్రామానికి వెళ్లి శివమ్మను అభినందించారు. ఆమెను ఘనంగా సత్కరించి.. శివమ్మ ప్రతిభను స్వయంగా చూశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో హస్తకళల విభాగంలో తోలుబొమ్మపై పెయింటింగ్ వేస్తున్న దళవాయి శివమ్మ మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం ఆమె





ప్రతిభకు తార్కాణం అని కొనియాడారు. తోలుపై శివమ్మ వేసిన శ్రీకృష్ణ చరిత పెయింటింగ్, విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మ ఎంతో అద్భుతంగా ఉందన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా హస్తకళతో జాతీయ స్థాయిలో అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారన్నారు. వాస్తవంగా చేనేత రంగంతో పాటు తోలుబొమ్మల తయారీ, పెయింటింగ్ ఎంతో కష్టం, ఓపికతో కూడకున్న పని అన్నారు. ఇందులో ఆదాయం తక్కువగా ఉన్నా.. వారు అనాదిగా వస్తున్న వృత్తిని మాత్రం మానలేదన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మరింత చేయూతనందించే ప్రయత్నం చేస్తామన్నారు. హస్తకళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ఓబిరెడ్డి, మహేష్ చౌదరి, డాక్టర్ దలవాయి కుళ్ళాయప్ప, భీమనేని విజయసారథి చౌదరి, పాల్గొన్నారు.

## జివో నెం. 117 రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి

### – కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత పాఠశాలల్లోకి విలీనం చేస్తూ జివో నెం. 117ను గత ప్రభుత్వం తీసుకురావడం రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ జివోను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్‌కు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్డిటి స్కూలులో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంకు హాజరైన కలెక్టర్‌కు చంద్రశేఖర్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతుల విద్యార్థులు పక్క గ్రామాలకు రెండు,మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రద్దు చేయాలని కోరారు. వెంకటాపురం గ్రామంలో మౌళిక సదుపాయాల సమస్య పరిష్కరించి గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో



ఒక్కొక్కరికి రెండు స్థలాలున్నాయని, వీటిపై విచారించి అసలు స్థలాలు లేని వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని ఎస్సీ నిరుపేదలకు భూమి ఇవ్వాలని చంద్రశేఖర్ కోరారు.

## కేశాపురంలో పర్యటించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోని కేశాపురం గ్రామంలో పుట్టపర్తి శాసనసభ్యు రాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ, వరదల్లో చిక్కుకుని అల్లాడుతున్న ప్రజలకు అండగా నిలిచి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తక్షణం మానుకోవాలన్నారు. కొత్త చెరువు మండలం కేశాపురం లో ఆదివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసిపి యువ నాయకుడు కే. లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అంతకు ముందు కేశాపురానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్య స్వాగతం పలుకుతూ, పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. జగన్ రెడ్డి పాలన నిర్వాకం వల్లే విజయవాడ లో కొన్ని కాలనీలు నీట మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పై జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చెయడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో ఇక వైసిపి కనుమరుగు కావడం ఖాయం అన్నారు. ఇప్పటికే వైసిపి నీ ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు,



మేయర్లు మున్సిపల్ చైర్మన్లు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచులు కూడా వీడుతున్నారని గుర్తు చేశారు. ఇక వైసిపి లో ఎవరు మిగలరని జగన్ ఒక్కరే మిగులుతారని పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలం కేసాపురం గ్రామంలో కనకంటి లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన వారు జయ వర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజారెడ్డి, మోహన్ నరసింహారెడ్డి, గాండ్ల రామ్మోహన్, గాండ్ల వెంకటనారాయణ, గాండ్ల జనార్దన్, గాండ్ల మంజునాథ్, కె. పోతలయ్య, బి.నరేంద్ర, బి. బాబు, నారేపల్లి గ్రామం గొల్ల నాగేంద్ర, గంజి కిష్టప్ప, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.

# మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్‌కి వైసిపి నాయకుల ఘన స్వాగతం

## – సూపర్ సిక్స్ పథకాలు అంటూ కూటమి ప్రభుత్వం ప్రజలను నట్టేటముంచింది – మాజీ మంత్రి



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మన మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నీయమించిన తరువాత మొదటి సారి పెనుకొండ విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు, పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ శ్రీమతి కే.వి.ఉషాశ్రీచరణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ కాన్వాయ్ తో, గజపూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సోమందేపల్లి మండల కేంద్రంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనుంటా మనందరికి జగనన్న అండగా వుంటారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ రాష్ట్ర ప్రజలందరినీ కూటమి ప్రభుత్వం నట్టేటముంచింది రాబోయే రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలందరూ కూటమి ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త, దీపిక, మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ వాల్మీకి కార్పోరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్రగారు, వజ్రభాస్కర్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు : డిఎస్‌పి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరంలో గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డి.ఎస్.పి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో గణేష్ నిమజ్జనం జరిగే చెరువు ప్రాంతాన్ని ఆదివారం మంత్రి ప్రతినిధులతో కలిసి డి.ఎస్.పి శ్రీనివాస్ వన్ న్ టూ టౌన్ సిఐ లో నాగేంద్రప్రసాద్ రెడ్డెప్పతో కలసి పరిశీలించారు. నిమజ్జనం కోసం మున్సిపల్ సిబ్బంది రెండు క్రేన్లను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ కుమార్ నిమజ్జన ఏర్పాట్లు కు సంబంధించి వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించినట్లు ఆయన చెప్పారు. విగ్రహాలను తీసుకెళ్లే రోడ్డుల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, విగ్రహాలు వెళ్లే మార్గంలో విద్యుత్ తీగలు తగలకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు ఆయన చెప్పారు. వినాయక చవితిని ధర్మవరం ప్రజల మధ్య జరుపుకోకపోవటం చాలా వెలితిగా ఉందని మంత్రి తెలిపినట్లు వారి పేర్కొన్నారు. ఆ వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ముఖ్యంగా ధర్మవరం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజల కోరికలు సిద్ధించాలని ఆయన ప్రార్థించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డి చెర్లోపల్లి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరకరంగా వాజ్‌పేయి స్మారక క్రికెట్ పోటీలు



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్డిటి మైదానంలో మూడవ,నాల్గవ రోజు కూడా అటల్ బిహారి వాజ్ పేయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. శనివారం జరిగిన ఐదు మ్యాచుల్లో పది జట్లు పాల్గొన్నాయి.మొదటి మ్యాచ్ మారుతీ నగర్ పార్క్ కి మాల్యవంతం టీం మధ్య జరిగగా మ్యాచ్లో మాల్యవంతం టీం మీద మారుతీ నగర్ పార్క్ 58 పరుగులు తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ గేమ్ చేంజర్స్ కనగానపల్లె టీం కి దంపెట్ల టీం మధ్య జరిగిన మ్యాచ్లో గేమ్ చేంజర్స్ కనగానపల్లె టీం మీద దంపేట్ల టీం 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ గొట్లురు టీం కి ద్రావిడ్11 టీం మధ్య జరిగిన మ్యాచ్లో ద్రావిడ్11 టీం మీద గొట్లూరు టీం 34 పరుగుల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఆత్మకూర్ టీం కి ఇండియన్ 11 కె టి సి కి మధ్య జరిగిన మ్యాచ్లో ఆత్మకూర్ టీం మీద ఇండియన్ 11 కె టి సి టీం 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఐదవ మ్యాచ్ ప్రతాప్ 11 టీం కి ధర్మవరం ఇస్లాం 11 టీం మధ్య జరిగిన మ్యాచ్లో ఇస్లాం 11 టీం మీద ప్రతాప్ 11 టీం 13 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ ఐదు మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన మారుతీ నగర్ పార్క్ 11 రాజేష్ కుమార్,దంపెట్ల వీరు, గొట్లూరు టీం పవర్ బుల్లెట్ పవన్ కళ్యాణ్,ఇండియన్ 11 కె టి సి అజ్జు,ప్రతాప్ 11 నేత్ర అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఆదివారం జరిగిన ఐదు మ్యాచుల్లో పది జట్లు పాల్గొన్నాయి.మొదటి మ్యాచ్ స్టార్ 11 కి మారుతీ నగర్ పార్క్11 టీం మధ్య జరిగగా మ్యాచ్లో మారుతీ నగర్ పార్క్11 టీం మీద స్టార్11 టీం 38 పరుగులు తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ పవన్ 11 కేటిసి టీం కి సికేపల్లి ఫ్రెండ్స్ 11 టీం మధ్య జరిగిన మ్యాచ్లో పవన్ 11 టీం మీద సికేపల్లి ఫ్రెండ్స్ 11 టీం 3 వికెట్ల తేడాతో గెలుపొందింది.మూడవ మ్యాచ్ ఫయాజ్ 11 టీం కి శ్రీహరిపురం రాకెట్ 11 టీం మధ్య జరిగిన మ్యాచ్లో శ్రీహరిపురం రాకెట్ 11 టీం మీద ఫయాజ్ 11 టీం 49 పరుగుల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఎస్వీపి పాతపాలెం టీం కి రొద్దం కి మధ్య జరిగిన మ్యాచ్లో ఎస్వీపి పాతపాలెం టీం మీద రొద్దం టీం 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ బసంపల్లి టీం కి థండర్స్ పెనుకొండ టీం మధ్య జరిగిన మ్యాచ్లో థండర్స్ పెనుకొండ టీం మీద బసంపల్లి టీం 16 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ ఐదు మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన స్టార్ 11 టీం బ్యాడ్ బాయ్, సికేపల్లి ఫ్రెండ్స్ 11 టీం అశోక్ వి కె పి, ఫయాజ్ 11 టీం ఫయాజ్ షేక్, రొద్దం టీం చంద్ర, బసంపల్లి టీం యువరాజ్ రాజు అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ ప్రతినిధులు హరీష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

## – పురవీధుల్లో కొలువుదీరిన గణపతి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా గ్రామాల్లో వినాయక చతుర్దతి సందర్భంగా శనివారం ఉదయం నుంచి డప్పులతో వాయిద్యాలతో, నృత్యం చేస్తూ ట్రాక్టర్లలో, ఇలాలు వేస్తూ యువకులు వినాయకుని తమ మండపాల్లో కొలువు తీర్చారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటన చేరుకోకుండా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గట్టి చర్యలు చేపట్టారు.

# ధర్మవరాన్ని హంద్రీనీవా నీటితో సస్యశ్యామలం చేస్తాం

## – చెక్ డ్యాంను పరిశీలించిన శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీ నీవా నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేస్తా మని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డితో పాటు ఆయన దాదులూరు వద్ద ఉన్న చెక్ డ్యాంను పరిశీలించారు. ఈ ఏడాది హంద్రీనీవా ద్వారా నీరు సంవృద్ధిగా వస్తున్న నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు నీరందించే విషయంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే శ్రీరామ్, మధుసూదన్ రెడ్డితో కలసి దాదులూరు వద్ద ఉన్న చెక్ డ్యాంను పరిశీలించారు. కుంటిమద్ది చెరువుకు ఇప్పటికే హంద్రీనీవా నీరు అందే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్కడి నుంచి గంతిమర్రికి నీరు వస్తాయని శ్రీరామ్ అన్నారు. గంతిమర్రి చెరువు నుంచి దాదులూరు చెక్ డ్యాంకు నీరు వస్తాయన్నారు. అక్కడి నుంచి రేగాటిపల్లి, పోతుకుంట, గొట్లూరు, అప్రాచెరువులకు నీరు చేరుతుందన్నారు. హంద్రీనీవా నీటి సరఫరాకు నియోజకవర్గంలో ఎక్కడా అడ్డంకులు లేకుండా చూస్తామన్నారు. ఈ ప్రాంత రైతులకు నీరందించడమే తమ లక్ష్యమని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ చౌదరి, నాగేందర్ రెడ్డి, జనసేన నాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి : ఏపీటీఎఫ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన ఏపీటీఎఫ్ జిల్లా సబ్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు హాజరై మాట్లాడుతూ.. ఏపీజిఎల్ఐ జడ్పీపీఎఫ్ కార్యాలయాల్లో ఉన్న అపరిష్కృత సమస్యల్ని వెంటనే పరిష్కారం చేయాలని లేనియెడల ఆ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .117 జీవో రద్దు, సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ అమలు తదితర సమస్యల పై పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేసారు. జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. జిల్లాలో సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఎక్కువమంది సభ్యులను చేర్చి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బి ప్రభాకర్ జిల్లా గౌరవ సలహాదారులు బి వెంకటేష్ సబ్ కమిటీ సభ్యులు నాగరాజు స్వామి డేనియల్ మోహన్ రెడ్డి రాందాస్ రెడ్డి గాయత్రి భాస్కర్ బొమ్మయ్య నరేష్ కుమార్ సతీష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడండి - ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 14వ తేదిన కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని కక్షిదారులు త్వరిత గతిన కేసులు పరిష్కారం కొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న తెలిపారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా లోని పోలీస్ అధికారులు, ఎస్ఐ, కోర్టు కానిస్టేబుల్ లతో జూమ్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ నెల 14వ తేదిన జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల అధికారులతో వారి వారి స్టేషన్ లకు సంభందించి కేసులు, రాజీ అయ్యే కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



గ్రామాలపై పట్టు ఉన్న అధికారులు, ఇరువర్గాల వారికి అవగాహన కల్పించి కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికీ తెలియజేయాలని సూచించారు. కేసుల విషయంలో వారికీ వున్న అపోహలు తొలగించాలని, వారి సమ్మతితో ఇరు వర్గాల వారిని ఒప్పించి రాజీ చేయడం వల్ల పోలీసులపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతుందని ఎస్పీ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డి సిఆర్బిసిఐ శ్రీనివాసులు, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మారిన రేషన్ షాపులపై ప్రజలకు సమాచారం ఏది?

**- రూరల్ మండలంలో పలు గ్రామాలు, కాలనీల్లో దండోర వేయించని డీలర్లు - రేషన్ సరుకులు అందక నష్టపోతున్న నిరుపేదలు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలో పలు గ్రామాలు, కాలనీల్లో మారిన రేషన్ షాపులపై ప్రజలకు నూతన డీలర్లు దండోరాల ద్వారా ప్రచారాలు, అవగాహన కల్పించకపోవడంతో ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు సక్రమంగా అందక పలువురు నిరుపేదలు నష్టపోతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రేషన్ డీలర్లు కూడా మారిన విషయం విధితమే. అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా కూడా గత రెండు నెలలు నుంచి నూతన డీలర్లు రేషన్ సరుకులను పంపిణి చేస్తున్నారు. అయితే కొందరు డీలర్లు తమ పరిధిలోని గ్రామాలు, కాలనీల్లో ప్రజలకు కొత్త రేషన్ దుకాణం ఎక్కడ ఉంది... నిత్యవసర సరుకులు ఏ ఏ తేదీలల్లో పంపిణి చేస్తారు... ఎన్ని రోజులు పంపిణి చేస్తారు.... సమయం ఉదయం నుంచి సాయంత్రం ఎన్ని గంటలకు పంపిణి చేస్తారని అనే వాటిపై గత,



ఈనెలలో ప్రజలకు సరైన దండోరా లేదా మైకుల ద్వారా సకాలంలో ప్రచారం చేయకపోవడంతో ఎంతో మంది నిరుపేద ప్రజలు రేషన్ సరుకులు అందక నష్టపోతున్నారు. గ్రామాలు, పరిసర కాలనీల్లో ప్రజలు ఇళ్ల పక్కల వాళ్లు రేషన్ షాపులకు వెళ్లుతంటే వాళ్ల ద్వారా సమాచారం తెలుసుకుని వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. రేషన్ పంపిణిపై ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతున్నా విషయం సంబంధిత మండల అధికారులకు తెలుసునా? తెలిసినా ఎందుకు డీలర్లకు గట్టి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నారో వారికే తెలియాలి. రూరల్ మండలంలో గ్రామాలతో పాటు పరిపర ప్రాంతాల్లో అనేక కాలనీల్లో నిరుపేదలు, కూలీలు అత్యధికంగా ఉన్నారు. వీరంతా ప్రభుత్వం సబ్సిడితో అందచేసే రేషన్ బియ్యం, సరుకులపై ఎక్కువగా ఆధారపడతారు. మరి అధికారుల ఉదాశీన వైఖరో... లేక డీలర్లకు అవగహన లోపమో... నిర్లక్ష్యమా కాని ఎంతో మంది నిరుపేద ప్రజలు రేషన్ సరుకులు అందక నష్టపోతున్నారు. రూరల్ మండలంలో పలు గ్రామాలు, కాలనీల్లో గత రెండు నెలలుగా రేషన్ షాపులు ఎక్కడ ఉన్నాయో... ఎవరూ వేస్తారో తెలియక సరుకులు తీసుకోని పేద ప్రజలకు ఎవరు రేషన్ సరుకులు ఇస్తారో మండల అధికారులు... డీలర్లే సమాధానం చెప్పాలి..

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, శెట్టూరు,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ముదిగుబ్బ, ఓడి చెరువు, ఎన్‌పి
కుంట, గాండ్లపెంట, తలుపుల,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి

# వడ్డుపల్లిలో దారుణం.. విద్యార్థిని దారుణ హత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆత్మకూరు మండలం వడ్డుపల్లి వద్ద ఉన్న కొండగుట్టలలో విద్యార్థిని బోయ సరిత (22) అత్యంత కిరాతకంగా హతమార్చిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మఘట్ట మండలం సరిగే పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోంది. శనివారం ఉదయం రాయదుర్గం నుంచి అనంతపురం కు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు తెలియజేసి బయలుదేరింది. అయితే శనివారం సాయంత్రం వడ్డుపల్లి సమీపంలోని కొండగుట్ట ప్రాంతాలలో గుర్తు తెలియని యువతి మృతి చెందిపడి ఉండటాన్ని గొర్రెల కాపరులు గమనించి విషయాన్ని ఆత్మకూరు పోలీసులకు తెలియజేశారు. దీంతో పోలీసులు మృతి చెందిన యువతి ఆచూకీ కోసం వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని చేరవేశారు. తొలుత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి



తరలించారు. అనంతరం వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా యువతి ఆచూకీ లభ్యమయింది. దీంతో యువతి రాయదుర్గం లోని కోతి గుట్ట ప్రాంతానికి చెందిన అలకన్న కుమార్తెగా గుర్తించారు. ఆదివారం ఉదయం వారు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ కుమార్తె మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## పోలీసుల అదుపులో నిందితుడు..

ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపిన నేపథ్యంలో యువతి మృతికి కారకుడైన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. యువతి హత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ హత్య వెనుక గల కారణాలను వివిధ కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంచే

# ఆదిదేవుడు గణేశుడు...

## - ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంపొందించే ఆదిదేవుడే గణేషుడు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా మండలం లోని స్వగ్రామం వెంకటాపురంలో ఆదిదేవుడు వినాయకుని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక మండపంలోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని ఆశీస్సులు కృప అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.



# సిద్దేశ్వరంతోనే రాయలసీమకు సాగునీరు

## - సిద్దేశ్వరం సీమ పాటను ఆవిష్కరించిన అతిథులు
## - రచయిత, గాయకులు డాక్టర్ సిగిలిరేవు రామాంజనేయులుకు వక్తల ప్రశంసలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ ప్రాంతానికి సాగు తాగునీరు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు డాక్టర్ సిగిలిరేవు రామాంజనేయులు రచించి గానం చేసిన 'సిద్దేశ్వరం' అనే రాయలసీమ పాట ఆవిష్కరణ సభ నిర్వహించారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు, సీమ ఉద్యమకారులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలవనురుల శాఖ విశ్రాంత ఇంజనీరు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి హాజరై సిద్దేశ్వరం పాట సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యాధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి అన్ని రాజకీయ పార్టీలు, పాలకులు ద్రోహం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందన్నారు. అందుకే సిద్దేశ్వరం ప్రాజెక్ట్ అవసరాన్ని తెలియజేస్తూ ఎంతో శ్రమకోర్చి ఈ పాటను సీమ ప్రజలకు కానుకగా ఇస్తున్నామన్నారు. సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ సీమ ప్రజలకు సాగునీటి అవసరాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు మరెన్నో జరగాలన్నారు. సీమ ప్రజా సంకల్పం నీ ఏకతాటి పైకి వచ్చి సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిద్దేశ్వరం పాటను అద్భుతంగా రచించి గానం చేసిన రామాంజనేయులును వక్తలు అభినందించారు. విశిష్ట అతిథులుగా జలసాధన సమితి అధ్యక్షులు రామ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి, సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, మానవ హక్కుల వేదిక బాషా, కుందూ పరివాహక పోరాట సమితి నాయకులు కామిని వేణుగోపాల్ రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ



విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు సదాశివరెడ్డి, భారత వికాస ప్రజా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ జెన్నే ఆనంద్ కుమార్, డాక్టర్ ఉద్దండం చంద్ర శేఖర్, రచయిత, గాయకులు రామాంజనేయులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో రాయలసీమ సోషల్ మీడియా ఫోరమ్ అధ్యక్షులు అశోక్ వర్ధన్ రెడ్డి, రాయలసీమ ఉద్యమకారులు రాయలసీమ జనార్ధన్, రవి శంకర్ రెడ్డి, సీమ కృష్ణ, రవికుమార్, దాసరి నాగరాజు, సిద్ధార్థ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ తవ్వ వెంకటయ్య, శ్రీరాములు, వేమన, మఠం చంద్రమోహన్, గోపాల్, చంద్రప్ప, క్రాంతి నాయుడు, ఎస్ ఓబుల్ రెడ్డి, శేషమూర్తి, రాజా రాయలసీమ, చంద్రమోహన్ రెడ్డి, మల్లెల జగదీష్, మదనమోహన్ రెడ్డి, నగరం బాలాజీ, రాజు నాయుడు, మల్లికార్జున నాయక్, సాకే హరి, ప్రకాష్ రెడ్డి, హరి నాయుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రప్ప, కళాబృందం తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ కళాబృందం, నాయకులు జంగం శ్రీనివాస్, సాదు శేఖర్ ఆలకించిన సీమ ప్రజా చైతన్య గేయాలు ఎంతగానో అలరించాయి. రాయలసీమ రుచులతో నిర్వాహకులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం విశేషం.

# ఒంటికాలిపై తాగునీటి సరఫరా కార్మికులు నిరసన

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్య సాయి తాగునీటి సరఫరా కార్మికులు చేపట్టిన నిరసన దీక్షను నాలుగవ రోజుకు చేరుకుంది. ఆదివారం దీక్ష శిబిరంలో కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. అంతకుముందు రోజు శనివారం వినాయక చవితి పండుగ పురస్కరించుకొని గణేష్ సర్కిల్ లో వినాయకునికి వినతి పత్రం సమర్పించి మా సమస్యలను ప్రభుత్వానికి తెలపాలని, మాకు వేతనాలు అందించడానికి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించమని కోరారు. అనంతరం సాష్టాంగ నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ, పండుగ పూట సైతం కార్మికులు పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 7 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే పండుగ కూడా సంతోషంగా చేసుకోలేకపోయారన్నారు. ఆ కుటుంబాల బాధలు చెప్పలేని అన్నారు. పనిచేసిన కాలానికే కార్మికులు వేతనాలు ఇవ్వమని అడుగుతున్నారే తప్ప ఉచితంగా ఇవ్వమనలేదన్నారు. ఇప్పటికైనా



మానవత్వంతో ప్రభుత్వం స్పందించి బకాయి వేతనాలు, పిఎఫ్, చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగం కార్యదర్శి పెడపల్లి బాబా, నీటి సరపర అసోసియేషన్ నాయకులు మధు, ప్రభు, శ్రీనివాసులు, వెంకటేశు, ఆంజనేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బెడ్షీట్లు పంపిణీ..



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజుల కిందట విజయవాడ వరద రావడంతో ఊహించలేని పరిస్థితి, ప్రజలకు సహాయం, దిక్కులేని స్థితిలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తనవంతుగా విజయవాడకు నేరుగా వెళ్లి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు 3000 బెడ్ సీట్లను పంపిణీ చేశారు. డాక్టర్ బషీర్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం నాడు ప్రజలందరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వము కూడా ఎన్నో రకాలుగా వరద బాధితులను ఆదుకోవడం జరుగుతోందని తెలిపారు. అతి త్వరలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా కూడా వరద బాధితులకు సహకారం తీసుకుంటామని తెలిపారు. నా ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ డిజిస్టర్ మేనేజ్మెంట్ ఐజి మురళీమోహన్, హెల్త్ కమిషనర్ హరికిరణ్ ఐఏఎస్ లు ఎంతో సహకారం అందించారని తెలిపారు. వీరందరికీ మా స్పందన ఆస్పటల్ డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా లు ప్రత్యేక కృతజ్ఞతలను వారు తెలియజేశారు. అదేవిధంగా హెూం మంత్రి అనిత అని కూడా కలవడం జరిగిందని తెలిపారు. ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా చేస్తామని వారు తెలిపారు.

## రైలు ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని టవర్ క్లాక్ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద రైలు ఢీకొని నగరానికి చెందిన ఆటో డ్రైవర్ మంజునాథ్ (54) అక్కడికక్కడే మృతి



చెందిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజా ము ను రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భారీ జన సందోహం మధ్య పెనుకొండకు రాక



పెనకొండ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నీయమించిన అనంతరం మొదటి సారి పెనుకొండ విచ్చేసిన మాజీ మంత్రి , పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్ తో, గజపూలమాలలతో పెనుగొండ నియోజకవర్గం ప్రజలు ఘన స్వాగతం పలికారు. బెంగళూరు నుండి కొడికొండ చెక్పోస్ట్ వద్ద వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమెకు పెనుగొండ నియోజకవర్గ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోమందేపల్లి మండల కేంద్రంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఇక్కడి నుండి పెనుగొండ పట్టణంలో మడకశిర రోడ్డులో నూతనంగా ప్రారంభించిన కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమెను అభినందించారు. అనంతరం మీడియాతో జిల్లా అధ్యక్షు రాలు ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనుంటా మనందరికి జగనన్న అండగా వుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త, దీపిక, మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్రగ, వజ్రభాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయశంకర్ రెడ్డి , అక్కులప్ప, రొద్దం నారాయణరెడ్డి, నరేందర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహులు, గొల్లపల్లి ప్రకాష్ రెడ్డి, మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న..



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మానవుడికి ఎన్ని దానాలు చేసినా ఇంకా కావాలి అంటాడు అదే ఒక్క పూట అన్నం పెడితే కడుపునిండా తిని చాలు అంటాడు మనిషి అందుకోసమే అన్ని దానాల్లో కల్లా అన్న దానమే మిన్న అని వక్తులు పేర్కొన్నారు పట్టణంలోని వినాయకుడి నీ నిలిపిన మండపాల వద్ద ఆదివారం మాజీ సర్పంచ్ డి సి ఈశ్వరయ్య, తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సి సి హరి, రంగన్న, రవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కొన్ని వినాయకుడి విగ్రహాల వద్ద భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విఘ్నేశ్వరుడి ఆశీసులు ఉండాలని ప్రత్యేక పూజలతో వినాయకచవితి పండుగ ఘనంగ జరుపుతున్నారు. హిందు సోదరులు, ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ రెండవ రోజు నిర్వహించుకున్నారు. వినాయకుడి ప్రతిమకు భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తాదులకు మాజి సర్పంచ్ డిసి ఈశ్వరయ్య, తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షుడు సిసి హరి, రంగన రవీలు అన్నదానం (100 కెజీలు బియ్యం) వితరణ చేసారు. అన్నదానం ఏర్పాటు చేసిన వారికి డిసి ఈశ్వరయ్య కురుమారుడు డిసి లోకేష్ కు, మాస్టర్ వీవర్ సిసి హరి రంగన రవిలకు శాలువా కప్పి, పూల మాలతో సన్మానం చేశారు. అదేవిధంగా గీత నగర్ సప్తగిరి కాలనీ వాసులు సిసి హరికి ప్రత్యేక కృతజ్ఞతలు తో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు భక్తాదులు ఉన్నారు.

## వర్ల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న జాబిలి చాంద్ బాషా

పెనుకొండ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పెనుగొండ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత, సామాజిక సేవా కార్యకర్త అయినటువంటి జాబిలి చాంద్ బాషా ను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం కల్పించినట్లు వారికి అంతర్జాలం ద్వారా సర్టిఫికెట్ అందింది. గత 22 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అనేకమైనటువంటి సేవలు చేస్తూ విద్యార్థులను వ్యక్తిగతంగా, సామాజికంగా మానసికంగా ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. పాఠశాల అభివృద్ధి విషయంలోను, సామాజిక, సాహితీ సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తూ తన కంటూ ఒక ముద్ర వేసుకున్నాడు. 10 వేల మంది విద్యార్థులతో జనగణమన లక్ష గళార్చన, 1250 అడుగుల జాతీయ పతాక ప్రదర్శన, ప్రతి సంవత్సరం 10వ తరగతి లో వందశాతం ఉత్తీర్ణత తదితర సేవా కార్యక్రమాలతో మెరుగైన సమాజం కోసం పాటుపడుతున్న జాబిలి సేవలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయినట్లుగా సర్టిఫికెట్ ను ఈమెయిల్ ద్వారా అందజేశారు. జాబిలి చాంద్ భాషా ప్రస్తుతం రొద్దం మండలం కోగిర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.



# రిజర్వేషన్ వర్గీకరణ ఆర్డినెన్స్ త్వరితగతిన జారీ చేయాలి

## – తొలితరం దండోరా నేతల సన్మాన సభలో పసలూరి ఓబిలేసు డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీం కోర్టులో అనుకూల తీర్పు వచ్చిన నేపథ్యంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో తొలితరం దండోర నేతలకు ఎంహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు మదిగుబ్బ ఓబుళప్ప అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ మాదిగ ఉద్యమం ఒక మహోతన్నమైన శక్తిగా రూపాంతరం చెందిందన్నారు. మాదిగ ఉద్యమంలో చీలికలు వచ్చినప్పటికీ సామాజిక రుగ్మతలపైన, దళితు సమస్యలపై ఒక అజండాగా పని చేయడం అభినందనీయ మన్నారు. డప్పు కళాకారులు, చర్మకారుల ఫించన్ సాధనలో మాదిగసంఘాలు ఐక్యంగా పని చేశాయన్నారు . అదే స్ఫూర్తితో రిజర్వేషన్ వర్గీకరణ కోసం సంఘటిత పోరాటాలు నిర్వహిదామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుది వుంటే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. దీని కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు.

అనంతరం తొలితరం దండోర నేత విరూపాక్షమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా సభలో చిత్రపటానికి ఘనంగా నివాళిలు అర్పించారు. జిల్లాలో దండోర నిర్మాణంలో విరూపాక్షమ్మ చేవలు అనన్యమని కొనియాడారు. జాతికోసం నిస్వార్థంగా కృషి చేశారన్నారు. తొలితరం నేతలు బిసి రామన్న, కుంటిమద్ది ఓబిలేసు,తాడిపత్రి శివయ్య, బెంజిమెన్, ఎంసి సుంకన్న, స్వామిదాస్, వై ఓబిలేసు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ సాకే శంకర్, నిస్సార్ దివంగత నేత కెఎస్ బాబు కుమారుడు సువర్ణరాజు, విరూపాక్షమ్మ కుమార్తె వసుంధర, భువనేశ్వరి లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు పారా వరప్రసాద్,సిబి జగదీశ్, దొడ్డి ఈశ్వరయ్య, ఆదినారాయణ, జిసి వెంకటేసు బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి, శంకర కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

## – రోటరీ క్లబ్ అధ్యక్షుడు బి జయసింహా, కోశాధికారి సుదర్శన్ గుప్తా



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య చికిత్సలతో పాటు కంటి ఆపరేషన్ లను అద్దాలను పంపిణీ చేయడమే మా యొక్క ముఖ్య ఉద్దేశము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ బి. రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి–బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జయసింహాతో పాటు మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, క్యాంపు చైర్మన్ రామకృష్ణ, నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రోటరీ క్లబ్ పేద ప్రజలకు వివిధ రకాలుగా సేవలు అందిస్తూ, ముఖ్యంగా కంటి ఆపరేషన్లను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహిస్తోందని తెలిపారు. ఈ శిబిరంలో కంటి రోగులకు వైద్య చికిత్సలు అందిన తర్వాత, ఉచితంగా బెంగుళూరులోని శంకరా కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళుట, అక్కడ అన్ని వసతులతో పాటు తిరిగి ఆపరేషన్ తదుపరి ధర్మవరం నకు పూర్తి ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే వేల సంఖ్యలో పేద ప్రజలకు కంటి చూపులు ప్రసాదించడం జరిగిందని తెలిపారు. కంటి నిపుణులు సలహాలతో కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. అంతేకాకుండా షుగర్, బీపీ నియంత్రణ ఉన్నవారికి కూడా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మనిషి పుట్టుకతో పాటు చావు కూడా భగవంతుడు ఇవ్వడం జరిగిందని, మృతి చెందిన తర్వాత తమ కళ్ళను దానం చేయవచ్చునని తెలిపారు. ఈ కళ్ళు మరొకరికి కంటి చూపును ప్రసాదించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు అక్కమ్మ వెంకటప్పల జ్ఞాపకార్థం వీరి కుమారులు సింగమ రెడ్డి గారి రాజారెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్ వారి భార్య సావిత్రమ్మ చేనేకొత్తపల్లి వారి నిర్వహించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ నేటి సమాజంలో రక్త దానము తో పాటు నేత్రదానమును కూడా చేయుటను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో కంటి డాక్టర్ హేమంత్124 మంది కంటి రోగులుకు వైద్య చికిత్సలు అందించగా, ఇందులో 90 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, కొండయ్య, శ్రీనివాసుల రెడ్డి, మనోహర్ గుప్తా, కృష్ణమూర్తి, విజయభాస్కర్, శంకరా కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ శివప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌కు ఘన స్వాగతం



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ సర్కిల్లో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కు మండల వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం బెంగళూరు నుండి పెనుకొండ కు పుట్టపర్తి జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించి వస్తున్న సందర్భంగా మండల జడ్పిటిసి డిసి అశోక్, సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, సర్పంచ్ ముద్దప కుంటా క్రిష్టప్ప లతోపాటు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సర్కిల్ కి హాజరై ఆమెకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అక్కడ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ రాబోయే రోజుల్లో వైయస్సార్ పార్టీ ఓలోపితానికి తమపై ఎంతో నమ్మకంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమకు జిల్లా, పెనుకొండ సమన్వయకర్తగా బాధ్యతలు అప్ప చెప్పారని అందుకోసం జిల్లాలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని సమన్వయపరుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపింది. పార్టీ బలోపితం, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడమే ఏకైక లక్ష్యం అని ప్రతి ఒక్క కార్యకర్త మదిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి కళ్యాణ్, జగదీశ్ రెడ్డి, రవీందర్ రెడ్డి , ఆదినారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌ను కలిసిన వైసిపి నాయకులు

పెనుగొండ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లాకు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షురాలుగా మరియు పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్తగా కె.వి ఉషశ్రీ చరణ్ ను నియమించబడిన తర్వాత పెనుగొండకు విచ్చేయుచున్న సందర్భంగా ఆదివారం బాగేపల్లి టోల్గేట్ కు రాంపురం పంచాయతీ నుంచి తుఫాన్ మూడు వాహనాలలో వైఎస్ఆర్సిపి నాయకులు వెళ్లి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి యూత్ నాయకులు గోపాల్ రెడ్డి, నారాయణ, వెంకటేష్, చిన్నఅంజి, వెంకట్ రెడ్డి, గోవిందప్ప, పెద్దప్పయ్య, శ్రీరామ్ రెడ్డి, నాగిరెడ్డి, తులసి ప్రసాద్, ఈశ్వర్, రామంజి, తదితరులు తరలి వెళ్లారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు...



రామగిరి మేజర్ న్యూస్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలు గ్రామాలలో ప్రతి వీధి వీధిలోను గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే గణేశునికి ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ప్రతి వీధిలోను గణేష్ని నామ కీర్తనలతో మారు మోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సేవా దృక్పథం చాటుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు..

## – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో వరద బాధితులకు సేవలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** గత వారం రోజు లుగా విజయవాడలో తీవ్ర వర్షాలు రావడంతో విజయ వాడ నగరంలో లక్షలాది మంది ఇల్లు కోల్పోయారు. లక్షలాదిమంది నిరాశయ లుగా మారిపోయారు. ఆపదలో ఉన్న విజయవాడ ప్రజలను ఆదుకోవడం కోసం అనంతపురం జిల్లా ఎస్ఎఫ్ఐ టీం బయలుదేరింది. గత మూడు రోజులుగా విజయవాడ నగరంలో సింగనగర్, నందమూరి నగర్, ఆర్ఆర్ పేట పైప్ లైన్ ఏరియాలో వరద బాధితులను వరద ముప్పు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరద బాధితులకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకులు,పాలు, బ్రెడ్,వాటర్ బాటిల్, ప్రతిరోజు 2000 మందికి భోజనం పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో వరదలకు ముప్పు ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలకు విద్యార్థులు యువత ప్రజలు ముందుకు వచ్చి ఆదుకోవాలని, అందరు కూడా సహాయం చర్యల్లో పాల్గొనాలని పరమేష్ కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, ఎస్కే యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వంశి, ఎస్ఎఫ్ఐ అనంతపురం నగర ఉపాధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : కర్ణాటక నుండి మద్యం తెచ్చుకుని విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఆదివారం తమకు వచ్చిన సమాచారం మేరకు మంచేపల్లి కి చెందిన నాసిర్ అహమద్ అనే అతను కర్ణాటక మందు అమ్ముతుంటే పట్టుకొని వానిపై కేసు నమోదు చేసి అతని నుండి 192 టెట్రా పాకెట్లు సీజ్ చేసి అతనిని పెనుకొండ జైలుకు పంపించడం జరిగింది.





## సదాశివన్ కాలనీలో అన్నదానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాలనీ యువకులు ఆధ్వర్యంలో 13 అడుగుల వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ హరీశ్వర ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు నగేష్, దివాకర్, వెంకటేష్, మంజునాథ, సన్నీ, రవితేజ, ఆదిశేషు , స్వాతి, నరేంద్రఆధ్వర్యంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు సాయి, వంశీ, చందు, పండు, చిన్న, విష్ణు యువకులు పాల్గొన్నారు.



## తాగునీటి పైప్‌లైన్లకు మరమ్మతులు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగర శివారులోని జన చైతన్య కాలనీలో తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడడంతో పంచాయతీ సెక్రెటరీ సాదిక్ స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి టిడిపి నాయకులు సహకారంతో కాలనీలో ఎక్కడెక్కడ లీకేజీల ద్వారా మీరు వృధా అవుతుందో మరమ్మతులు అవసరమో అక్కడ వెల్డింగ్ ద్వారా మరమ్మతులు చేయించారు.

ఈ కార్యక్రమంలో జనచైతన్య కాలనీ లీడర్ ఎ. రంగమ్మ, టిడిపి నాయకులు హోట్టు మహమ్మద్ రఫీ,నార్పల వలి, ఖాదర్ వలి, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు హోట్టు మహమ్మద్ అర్షద్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి అరటి తాహిర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ గురుస్వామి మృతి పట్ల నాయకుల దిగ్భ్రాంతి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం సిపిఐ సహాయ కార్యదర్శి గురు స్వామి ఆదివారం గుండెపోటుతో మృతి చెందడం పట్ల కనేకల్ సిపిఐ పార్టీ నాయకులు దిగ్భ్రాంతి చెందారు. ఈ సందర్భంగా కనేకల్ మండల కార్యదర్శి గౌస్ పీరు, సహాయ కార్యదర్శి బషీర్ మాట్లాడుతూ రాయదుర్గం తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి దాదాపు 14 సంవత్సరాలుగా సీపీఐ పార్టీ గా తనదైన శైలిలో ఉద్యమాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల నిరంతరం ఉద్యమాలు నిర్వహించారు మొన్నటి రోజున విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలలో కూడా సేకరించడంలో కూడా పాల్గొనడం జరిగింది. ప్రతి ఉద్యమంలోనూ పేద ప్రజల కోసం తన వంతుగా పోరాటాలు నిర్వహించడంలో ఎప్పుడు ముందుండే వ్యక్తి ఆయన సేవలను గుర్తించి కూడా గత సంవత్సరం జరిగిన సిపిఐ తాలూకా మహాసభల్లో తాలూకా సహాయ కార్యదర్శి కూడా ఎన్నుకోవడం జరిగింది ఇలాంటి వ్యక్తిని పార్టీ కోల్పోవడం సీపీఐ పార్టీకి తీరని లోటు ఆయన మృతి పట్ల భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. తక్షణ సహాయం కింద అయన దహన సంస్కార నిమిత్తం పార్టీ 5600 రూపాయిలు ఆయన కుటుంబీకులకు అందజేశారు. ఆయన దేహానికి పార్టీ కండువా కప్పి అయన మృతికి పట్ల సీపీఐ జిల్లా నాయకత్వం రాయదుర్గం సీపీఐ నాయకత్వం వారి కుటుంబం కి ఎల్లవేళలా అండగా ఉంటాము అనీ తెలియజేశారు. అనంతరం అయన దేహానికి



జోహార్లు అర్పించడం జరిగింది. నిత్యం తన అడుగుజాడల్లో ఉంటూ తనకు చేదోడుగా వాదోడుగా ఉండేవాడని సిపిఐ తాలూకా నాగార్జున ఆవేదన వ్యక్తపరిచారు. కనేకల్ సిపిఐ నాయకులు మండల కార్యదర్శి గౌస్ పేరు, బషీర్ తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. గురు స్వామి అకాల మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ గురుస్వామినీ కోల్పోవడం బాధాకరమన్నారు.

## తాడిపత్రిలో గణనాధునికి పూజలు

### – వివిధ రూపాల్లో భక్తులను ఆకర్షించిన లంబోదరడు





తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరు వాడ మొత్తం గణేశుని నామస్మరణంతో మారుమోగుతోంది. పట్టణంలో లంబోధరుడిని వివిధ రూపాల్లో కొలువుతీర్చి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ కాంతుల శోభతో ప్రత్యేక కళను సంతరించుకున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా వివిధ రూపాల్లో వినాయకుని విగ్రహాలు కళకళలాడుతున్నాయి. గణేష్ మండపాల వద్దకు పెద్ద ఎత్తున భక్తులుచేరుకుని పూజలు నిర్వహిస్తున్నారు. పూజలా అనంతరం భక్తులకు సర్వదర్శనం కోసం బారులు తీరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ చంద్రాయుడు భార్య చంద్రకళ పాము కాటుకు గురై మరణించగా తెదేపా సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు,నరహరి, ఈసీ హరీష్, వీరాంజనేయులు, చంద్రశేఖర్, చెన్నకేశవులు, దాసరి కనుమప్ప, అక్బర్, వీఆర్వో రామ్మోహన్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

